# ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రత పకడ్బందీగా ఉండాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్:ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రత అత్యంత పగడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు. సోమవారం కోడూరు మండలం అనంతరాజుపేట ఉద్యానవన యూనివర్సిటీ 127 - కోడూరు (ఎస్సీ) నియోజకవర్గానికి సంబంధించిన ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూములను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మే 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ నుంచి ఈవీఎంలను పోలింగ్ స్టేషన్లకు తరలించేందుకు పగడ్బందీ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలించాల్సిన బస్సులకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. పార్లమెంట్, అసెంబ్లీకి సంబంధించిన స్ట్రాంగ్ రూమ్‌లలో ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూముకు తీసుకువచ్చిన ఈవీఎంలను ఎలాంటి ఇబ్బందులు 6లో


17

దినపత్రిక

సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

07 మంగళవారం, మే 2024 పేజీలు: 08


# ఒక అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తాం...

### అరాచక పాలన అంతం చేస్తాం



పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దమండ్యం మండలంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, తంబళ్లపల్లె అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి, బీజేపీ సీనియర్ నేత చల్లపల్లి నరసింహ రెడ్డి, సినీ నటుడు సాయి కుమార్ తురకపల్లి, కలిచెర్ల రోడ్ షో నిర్వహించారు. మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశంలో ప్రజాస్వామ్య అములు ఉంటే ఆంధ్రలో మాత్రం పెద్దిరెడ్డి రాజ్యం వలన, ప్రజలు శాంతిని కోరుకుంటారా లేక అశాంతిని కోరుకుంటారో ఆలోచించుకోవాలని అన్నారు. అనంతరం జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రౌడీల రాజ్యం నడుస్తోందని నిన్నటి దినం వైసిపి నాయకులు నిండు గర్భిణీపై దాడి దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని టీడీపీ కార్యకర్తపై దాడి చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇంకా చాలా రోజులు లేవని దగ్గరలోనే తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని ఖాళీ చేసే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. అలాగే గత కొన్ని నెలల క్రితం తంబళ్లపల్లె నియోజకవర్గంలో చంద్రబాబు, కిషోర్ కుమార్ రెడ్డిలపై దాడులు చేశారు. ఇది ప్రజాస్వామ్యమా..! రౌడీ రాజ్యమా..! అని ప్రశ్నించారు. ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. హంతకులు.. రౌడీలు. కబ్జా కోరులు.. దోపిడీ దారులు పాలకులుగా ఉన్నారు. ఇప్పుడు మీ భూములపై 4లో

# అనంతసముద్రంలో కదం తొక్కిన కూటమి సేన

### గ్రామ గ్రామాన బ్రహ్మరథం - భారీగా హాజరైన నాయకులు కార్యకర్తలు

### ప్రజలతో మమేకమైన బత్యాల, పంతగానీ, ముక్కా కుటుంబ సభ్యులు





పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలం అనంతసముద్రం పంచాయతీలో కూటమి సేన కదం తొక్కింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పంచాయతీ పరిధిలోని ఓటు మీద పల్లి, దాసరిపల్లి, పెద్దూరు, ఏ.పుత్తన వారిపల్లి, సిద్ధ వాండ్లపల్లి తదితర గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భత్యాల చెంగల్ రాయుడు, టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగానీ నరసింహ ప్రసాద్, టిడిపి ఇన్చార్జ్ ఒక్క రూపానంద రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రైల్వే కోడూరు కూటమి అభ్యర్థి కి మద్దతుగా రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో పుల్లంపేట మండలం అన్నాసముద్రం పంచాయతీ యన్.బోటు మీద పల్లి గ్రామంలో ముక్కా సాయి వికాస్ రెడ్డి సతీమణి ముక్కా శిరీష రెడ్డి నాయకత్వంలో ప్రచారం మొదలైంది .ఈ కార్యక్రమంలో రూపానంద రెడ్డి మాట్లాడుతూ వైకాపా పని అయిపోయిందని, ఈ రాక్షస పాలన అంతమవుతున్నదని, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు, డ్రిప్ ఇరిగేషన్, నాణ్యమైన విద్యుత్తు, విద్యుత్ ఛార్జీలు తగ్గింపు, 50 సంవత్సరాలకే అర్హులందరికీ పింఛను, ప్రతి ఒక్కరికి నాలుగు వేల రూపాయలు చొప్పున పింఛన్ అందజేస్తామని, తెలియజేస్తూ ప్రజలంతా ఉమ్మడి కూటమి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ ని గ్లాస్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారెడ్డి,యూనిట్ ఇంచార్జ్ రజినీకాంత్ రెడ్డి, ముద్ద సుభాష్ రెడ్డి, వెంకటసుబ్బయ్య యాదవ్, రైల్వే కోడూరుఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, మండల అధ్యక్షులు ఆరె సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు,చుండు ఈశ్వర్ నాయుడు, వీసంరమణారెడ్డి, వీసం వెంకటరెడ్డి, కంచర ఆది కేశవరెడ్డి, మనోహర్ రెడ్డి, బొల్లి మేకల రవి యాదవ్, రవిచంద్ర యాదవ్, గోవింద యాదవ్, సుబ్బరాయుడు యాదవ్, సీనియర్ నాయకులు సంజయ్ గాంధీ నాయుడు, కేశినేని నారాయణ నాయుడు, పోలూరు కృష్ణమనాయుడు,విజయ్ కుమార్ చౌదరి, పిడికిటి శ్రీనివాస చౌదరి, మారోతు మల్లి,నాగినేని వెంకటసుబ్బయ్య నాయుడు, మూలి రమణారెడ్డి, నరసాపురం శివాజీ, ఫోలు ప్రేమకుమార్, జనసేన నాయకులు కొండేటి వెంకట్రాయలు, రమణ,కుప్పాల మల్లి,తెలుగుదేశం, జనసేన, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అన్నివర్గాలకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ మేనిఫేస్టో

### పంచభూతాల సాక్షిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : నియోజ కవర్గం ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పంచభూతాల సాక్షిగా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తానని సొంత మేనిఫెస్టో విడుదల చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి ప్రకటించారు.సోమవారం స్థానిక పుంగనూరు రోడ్డు నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే తాగు,సాగునీటి కష్టాలు తీర్చేందుకు ఉచిత బోర్లు వేయడానికి 24 గంటల వ్యవధిలోనే శ్రీకారం చుడతానని స్పష్టం చేశారు.అలాగే ప్రజల ఆరోగ్య సంరక్షణకు పెద్దపీట వేస్తూ ప్రతి వారం ఉచిత మెగా హెల్త్ క్యాంపులు నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తామని చెప్పారు.అంతే కాకుండా మహిళల ఆర్థిక స్వావలంబన సాధించడం కోసం వడ్డీ లేని రుణాలు 25 వేల రూపాయలు వరకు అందింస్తూ అండగా ఉంటామని పేర్కొన్నారు. అలాగే క్రీడల్లో యువతను కోసం నియోజకవర్గంలోని ప్రతి మండలంలో నూ స్టేడియం ఏర్పాటు చేయడంతో పాటు నేర్చుకొనే వారికోసం ప్రాక్టీస్ నెట్స్ నెలకొల్పుతామని ప్రకటించారు.యువ వికాసం పేరుతో ప్రతి ఏడాది జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఐదు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు.13వ తారీకున జరిగే ఎన్నికల్లో మదనపల్లి నియోజకవర్గం శాసనసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మల్లెల ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత పదేళ్లుగా అనేక 7లో

# అధికార పార్టీకి పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జలక్...!



బద్వేల్ మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలకు ముందు నుండి సామాజికంగా వివిధ వర్గాలకు చెందిన ఓట్లు పోలింగ్ తీరు తదితర అంశాలపై చర్చలు జరగడం సాధారణమైన అంశమే ఈ తరహా చర్చనీయ అంశాలలో ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ పై ఉద్యోగస్తుల ఓటింగ్ సరళిపై ప్రభుత్వ వ్యతిరేక విధాన ప్రభావం అధికంగా ఉంటుందని ఉద్యోగుల ఓట్లు 70 నుంచి 80శాతం వరకు ప్రతిపక్ష టిడిపికి అనుకూలంగా పోలు అవుతాయని ఎన్నికల విశ్లేషకులు ముందు నుంచే ఊహించారు అంతా అనుకున్నట్లే అయింది ఉద్యోగుల జీతభత్యాలు భవిష్యత్తు నిధి 7లో

# మాధవరంలో ఎన్డీఏ ఎన్నికల ప్రచారం



సిద్ధవటం, మేజర్ న్యూస్ మండలంలోని మాధవరం గ్రామ పంచా యతీలో రాజంపేట జనసేన సీనియర్ నాయకులు తిరుపతి నియోజకవర్గం ఎన్ని కల పరిశీలకులు అతికారికృష్ణ ఆదేశాల ప్రకారం సోమవారం సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచా యతీలోని ఆలీనగర్ లక్ష్మీపురం, బంగారుపేట, గ్రామాలలో స్థానిక టిడిపి జనసేన బిజెపి ప్రజా ప్రతినిధుల ఆధ్వ ర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ఎండ గడుతూ ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య వ్యవహారాల కార్యనిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు, పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి మాట్లాడుతూ మాధవరం గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రజలు ఫిర్యాదు చేశారని ఎన్డీఏ కూటమి వచ్చాక సమస్యలు పరి ష్కారం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్లమెంట్ ఉపా ధ్యక్షులు పుత్త రామచంద్రయ్య, పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర అసెంబ్లీ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్ వెంకటరత్నం బండి ఓబులేష్, కుచేలయ్య, సుబ్రమణ్యం, షేక్ కదిరిల్లా ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు జరపడమే లక్ష్యం



పెనగలూరు, మేజర్ న్యూస్ మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా ప్రలోభాలకు తావు లేకుండా ఓటర్ పోలింగ్కు కదిలేలా ఏర్పాటు చేస్తున్నట్లు రాజంపేట సీఐ మండల ఎస్సై సుభాష్ చంద్రబోస్ ఒక ప్రకటనలో అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులతో హాజరు పరిచి చెప్పడం జరిగినది. ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పాటిస్తూ అందులోని భాగంగా ప్రజా శాంతికి భంగం కలగకుండా బూతు కేంద్రాలలో ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల వర్గాలకు సంబంధించిన వారు నాయకులు పాల్గొనడం జరిగినది.

# టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

## బ్యాలెట్ నమోనాతో అవగాహన



సిద్ధవటం,మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ బెటాలియన్ వద్ద సోమవారం టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి బ్యాలెట్ నమూనా తో అవగాహన కల్పించారు ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల ఎన్డీఏ కూటమి ఇంచార్జ్, జానకి రామ్, మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రాయు డు, రాష్ట్ర బీసీ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్రప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహ రెడ్డి, కృష్ణ యాదవ్, రెడ్డయ్య నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల ఎన్డీఏ కూటమి ఇన్చార్జ్ జానకిరామ్ మాట్లాడుతూ మే 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్ నమూనా 2 నెంబర్ పై ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ఓటర్లకు తెలియజేశారు.

# రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పురపాలక సంఘం పరిధిలోని 26 వ వార్డు నందు సోమవారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కడప పార్లమెంట్ అభ్యర్థిగా వైయస్. అవినాష్ రెడ్డికి ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థిగా రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించి మెజారిటీతో గెలిపించవలసినదిగా ప్రతి గడపకు వెళ్లి ఓట్లను అభ్యర్థించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలగిరి ఖాజా, సౌరెడ్డి, వసుంధర, పవన్, సుబ్బయ్య, సుబ్బమ్మ, ధనుష్, రామయ్య స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఖాదర్‌బాద్‌లో టీడీపి ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ సూపర్ సిక్స్ పథకాలను సోమవారం గ్రామ ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డిని ఎంపీ అభ్యర్థి అయిన భూపేష్ రెడ్డిని ఓటు వేసి వేయించ వలసి నదిగా అభ్యర్థించారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలి కోరారు. ఈ కార్య క్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్, చెన్నా శ్రీనివాసులు, వేంపల్లి రాఘవేంద్ర... గుమ్మల రవి శంకర్ రెడ్డి, చెన్న నరేష్., మహబూబ్ బాషా, మహిళ కార్యకర్తలు టిడిపి కార్యకర్తలు పాల్గొని టిడిపికి ఓటు వేసి అత్యధికంగా గెలిపించాలని తెలిపారు.

# టిడిపి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరిక

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రఘునాథ్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తమ కుటుంబాలు టిడిపిలోకి చేరడమైందని సేవా నాయక్, శ్రీను నాయక్, వెంకటయ్య నాయక్, రాజు నాయక్, విజయనాయక్, భాస్కర్ నాయక్, ఈశ్వర్‌నాయక్, బాలాజీ నాయక్, దేవళ నాయక్, రవినాయక్, జూలనాయక్, అర్జున్ నాయక్‌తో పాటు మరి కొన్ని కుటుంబాలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నేలవరం తాండకు చెందిన పలు కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. ఈ సందర్భంగా టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రగతి బాటలో నడవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. టిడిపి హయాంలో అందరికీ మేలు జరిగేదని, పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమైందన్నారు. కానీ ప్రస్తుత జగన్ పాలనలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదని, ఉన్న వాటిని కూడా మూసివేయబడిందని, దీంతో అనేకమంది నిరుద్యోగ యువత ఉపాధి లేక వెలవెల బోతున్నారన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలండర్ విడుదల చేస్తామన్నారు. ఎక్కడా? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అలాగే ఉమ్మడి పార్టీల సంక్షేమ పథకాలు ప్రజల్లో విశేష స్పందన వస్తోందన్నారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి భూపేష్ రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా, నాయకులు రాజశేఖర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, సుభాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదా కాంగ్రెస్‌తోనే సాధ్యం



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే వంట గ్యాస్ రూ. 500 లకే వస్తుందని కడప నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టీ.కే అఫ్జల్ ఖాన్ కుమారుడు టికే రషీద్ ఖాన్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని 28 వ డివిజన్ లో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు.అనంతరం ఇంటింటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలోకి వెళ్లినప్పుడు కాంగ్రెస్ పార్టీకి మంచి స్పందన లభిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హెూదా రావడం జరుగుతుందని చెప్పారు. ప్రత్యేక హెూదా వస్తే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. హైదర్ అలీ,పవాజ్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల పట్టణంలోని చిదానంద నగర్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఇంటింటికి తిరుగుతూ, అందరిని ఆప్యాయతతో పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి జగనన్నను మరొకసారి ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన తెలిపారు .గోవింద్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో బద్వేల్ నియోజకవర్గానికి కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి చేశామన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఏదో రూపంలో సంక్షేమ పథకాలు అందాయన్నారు. ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. ఆ దిశగా జగనన్న ప్రభుత్వంలో అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానం లభించిందన్నారు. బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ దాసరి సుధా మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష చెన్ను రాజశేఖర్, మండల సచివాలయాల కన్వీనర్ రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాషా, చాపాటి నారాయణ రెడ్డి ఎంపీటీసీలు ఇసాక్ గురప్ప ముర్తుజా రాళ్లపల్లి నర్సింహులు రవిచంద్రారెడ్డి నారాయణరెడ్డి పుల్లారెడ్డి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: నగర పాలక సంస్థ కమిషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఉదయం విజిట్ లో భాగంగా జనరల్ ఎలక్షన్స్ 2024 అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గలకు సంబంధించి గాంధీ నగర్ హైస్కూల్ జయనగర్ స్కూల్ నందు జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ వోటింగ్ ప్రక్రియను పరిశీలించారు. సోమవారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా బి ఎల్ ఓ, పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్ వారు ఓటు హక్కులు వినియో గించుకొనేందుకు గాంధీ నగర్ , జయనగర్ స్కూల్స్ నందు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ నందు పరిశీలించి ఓటింగ్ శాతం వివరాలను తెలుసుకున్నారు. ఓటింగ్ వేసేందుకు వచ్చిన ప్రజలకు అక్కడ ఉన్న సిబ్బందికి త్రాగునీరు మంచిగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# వైఎస్ సమత ఎన్నికల ప్రచారం

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఈనెల 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం ప్రొద్దుటూరు మండలం సోములవారిపల్లి పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్ నందు వైఎస్ఆర్సిపి కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డి ని మరియు ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి సతీమణి సమత అవినాష్ రెడ్డి సోదరి శిరీష రెడ్డి ప్రొద్దు టూరు మండలా ధ్యక్షుడు శేఖర్ యాదవ్, సోములవారిపల్లి పంచాయతీ సర్పంచ్ మోపూరి ప్రశాంతి ఉప సర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య ఒకటవ ఎంపీటీసీ గోటూరు బాల గురమ్మ వెంకటేష్, రెండవ ఎంపీటీసీ పల్లా లక్ష్మీదేవి వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నేను కాదు!

## సీనియర్ రాజకీయ నేత షేక్ నజీర్ అహ్మద్



రాయచోటి, మేజర్ న్యూస్: రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి తనే అని, ప్రజలందరూ అనుకుంటున్నారని, తను కాదని మాజీ పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా వైసిపి అధికార ప్రతినిధి ఆడిటర్ మన్సూర్ అలీఖాన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి తన స్వార్థ రాజకీయాల కోసం, స్వలాభం కొరకు రాజంపేట పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచే అవకాశం ఉన్న నన్ను మార్చి పార్టీకి సంబంధం లేని వాన్ని, మన జిల్లా వాడు కాదు, మన రాష్ట్రం వాడు కాదు. ఎవరో ముక్కు మొహం తెలియని వ్యక్తికి మహా నగరం లో మాయగాడు బషీద్ కు బి.ఫాం ఇచ్చి నామినేషన్ వేయించిన విషయం మీడియా మిత్రులకు తెలిసిందే అన్నారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తలు, ప్రజలు తనకు ఎంతగానో అభిమానించారు. నాకు ఓటు వేయాలనుకున్నారు. ఇప్పటికీ కూడా తనే కాంగ్రెస్ అభ్యర్థి అని అనుకుంటున్నారు. ప్రజల అభిమానానికి ఆయన కృతజ్ఞతలను తెలియజేశారు. షర్మిలరెడ్డి కాంగ్రెస్‌ను నాశనం చేయడానికి పూనుకుందని, షర్మిలను నమ్మినోళ్లను నట్టేట ముంచేసిందని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్దండుల అభిప్రాయాలను స్వీకరించకుండా, అనాలోచిత నిర్ణయాలతో పార్టీ టికెట్లు కేటాయించడంతో తీవ్ర మనస్థాపానికి గురి చెందిన తను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. దయవుంచి మీ అమూల్యమైన ఓటును వైసిపి పార్లమెంట్ అభ్యర్థి మీతున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి, జిల్లాలోని అన్ని నియోజక వర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నేతలు మన్సూర్ అలీఖాన్, షేక్ అరిఫుల్లా పాల్గొన్నారు.

# సాయుధ బలగాలతో పోలీసుల కవాతు



కలసపాడు మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా గట్టి చర్యలు తీసుకునేందుకు కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌన్సిల్ ఆదేశాల మేరకు సోమవారం కలసపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో సమస్యాత్మక గ్రామాలైన చింతలపల్లి కట్టకింద పల్లె శంఖవరం, పిడుగుపల్లె ముద్దంవారిపల్లె లింగారెడ్డి పల్లెమామిళ్ళపల్లె మహానంది పల్లె ముదిరెడ్డి పల్లి గ్రామాలలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో సశస్త్రసిమా బాల్ సెంట్రల్ వెదురు పోలీస్ ఫోర్స్ వలగాలతో ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది కేంద్ర సాయుధ బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుకవాతు ముఖ్య ఉద్దేశ మని సీఐ చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలసపాడు ఎస్సై నాగమురళి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యం

## కొత్తకోట సహకార సంఘ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని మామిళ్లపల్లె బూతు నెంబర్ 14 లో55 కుటుంబాలను ఇంటిం టికి తిరిగి జగనన్న చేసిన నవ రత్నాల గురించి ప్రజలకు వివ రిస్తూ మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మన జగనన్నను ముఖ్యమంత్రి చేయడమే మన లక్ష్యమని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం బూత్ కన్వీనర్, సింగిల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో చేయడం జరిగినది కార్యక్రమంలో కో కన్వీనర్లు పెద్దిరెడ్డి కొండారెడ్డి బీసీ భాస్కర్ రెడ్డి బి గంగరాజు నాయకులు కార్య కర్తలు సోషల్ మీడియా కోకన్వీనర్ వరదరాజు యువకులు పాల్గొన్నారు.

# టిడిపి నుండి 100 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలం విపిఆర్ కండ్రిక గ్రామ పంచాయతీలోని తాడి వాండ్లపల్లి అరుంధతి వాడనందు సుమారు 100 కుటుంబాలు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు సమక్షంలో జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, కొండూరు సుదర్శన్ రాజు, కొండూరు రమేష్ రాజు, కొండూరు శివరాం, గంగరాజు శివ, కొండూరు శివల ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం జరిగినది. పార్టీలకు, కులాలకు అతీతంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, అమ్మ ఒడి, సున్నా వడ్డీ తదితర సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుపడి, తమ జీవితాలు బాగుపడ్డాయని ఎల్లప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి తమ కుటుంబాలు రుణపడి ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమనవర్మ, కేజిఎఫ్ ఫేం రామచంద్ర రాజు, సీనియర్ నాయకులు సుబ్బ రామరాజు, అడ్వకేట్ సురేష్ బాబు,ప్రసాద్ రెడ్డి, సాయి కంప్యూటర్స్ నాగేంద్ర, టైలర్ శంకరయ్య, మొలకల చంగయ్య కుంచం వెంకటేష్ ,కుంచం నరసింహులు ,కుంచం సిద్దయ్య పలిగల సిద్దయ్య, పలిగల శ్రీరాం, పలిగెల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

## అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి టిడిపి ని గెలిపించాలని తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. సోమవారం మునిసిపాలిటీ పరిధిలోని 19వవార్డు దస్తగిరిపేట, నడింపల్లె ప్రాంతాల నందు ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. టిడిపి, జనసేన, బిజేపి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనకరమని తెలిపారు. బిజేపి కేంద్రంలో అధికారంలోకి వచ్చి, రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవచ్చని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి నాయకులు జయలింగారెడ్డి, స్థానిక నాయకులు కౌన్సిలర్ మునీర్ షేక్ హుస్సేన్ గోరా షాషావల్లి హమీద్ పాల్గొన్నారు.

# బొజ్జ రోషన్నకు అండగా నిలవండి

అట్లూరు, మేజర్ న్యూస్: మే 13 న రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం ఉదయం వేమలూరులో ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారా యణ రెడ్డి ఆధ్వర్యంలోఎన్నికల ప్రచారం నిర్వహించారు ఉపాధి హామీ కూలీలను కలిసి బద్వేల్ నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జరోషన్న కు బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు గత కొద్ది రోజుల నుండి రాష్ట్రంలో ఎండలు ఎక్కువ అవుతున్నందున అధిక ఉష్ణోగ్రత వలన వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవల్సిందిగా వారికి తెలియజేశారు అనంతరం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ బాటిల్లను, బిస్కెట్లను పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, గంగిరెడ్డి, రాజారెడ్డి , గోపరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# మోడీ సభను విజయవంతం చేయండి

## పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట మేజర్ న్యూస్ : సోమవారం రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో రాజంపేట రైల్వే కోడూరు అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మీడియా మిత్రులతో మాట్లాడు తూ ఈనెల ఎనిమిదో తారీకు పీలేరు నియోజకవర్గం కలికిరి మండలంలో సైనిక స్కూల్ వెనుక భాగంలో మోడీ విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమానికి తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంటు పరిధిలోని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేలు అభ్యర్థులు ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు ఈ సభలో పాల్గొనబోతున్నారని అన్నారు. టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా వేలాదిగా తరలివచ్చి ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్య దర్శి జీకే నారాజు, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ.పాపయ్య, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. హరిప్రసాద్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన వైసీపీ ఎంపీటీసీ



ములకలచెరువు, మేజర్ న్యూస్, మే 6: తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దమండ్యం మండలంలో సోమవారం కలిచెర్లలో మాజీ ముఖ్యమంత్రి , రాజంపేట పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన రోడ్డు షో లో శివపురం ఎంపిటిసి చలం కుంట రుక్మద్ రెడ్డి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు ,ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పెద్దమండ్యం మండలాన్ని అభివృద్ధి చేస్తానన్నారు అని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో టీడీపీఅభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, సినీ నటుడు సాయి కుమార్ ,బీజేపీ సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహా రెడ్డిటీడీపీ బీజేపీ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

FORMAT C-1

(For candidate to publish in Newspaper, TV)

Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors.Vs. Union of India & Anr.)

Name and Address of candidate: Doddapaneni Raja Naidu

**son of D. Chandra Sekhar Naidu aged 47 years, resident of flat no.108, green park apartments, beside nayara petrol bunk, bypass road, Rajampeta, Annamayya district, Andhra Pradesh, 516115.

Name of political party : Independent

Name of Election : A.P. LOKSABHA

Name of the Constituency : 24 – RAJAMPETA CONSTITUENCY

I, **DODDAPANENI RAJA NAIDU** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl.No. | (A) Pending criminal cases | | | |
|---|---|---|---|---|
| | Name of the Court | Case No. and Dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offences(s) |
| 1 | 6th additional Junior Civil Judge, Guntur | 294/2018 | Under investigation | U/Sec.420,120B,467,468,R/W 34IPC Land dispute |

(B) Details about cases of conviction for criminal offences

| S.no. | Name of Court and date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

D. RAJA NAIDU

MP CONTESTING CANDIDATE, 24-RAJAMPETA PC(AP)

## కూటమి అభ్యర్థుల గెలుపుకై ఎన్ఆర్ఐ లోకేష్ కొనిదెల ప్రచారం

### తెలుగు ప్రొఫెషనల్ వింగ్,తెలుగు యువతచే ఘనసన్మానం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్ఆర్ఐ, తానా సర్వీస్ కో–ఆర్డినేటర్ లోకేష్ కొనిదెల ప్రచార బరిలోకి దిగారు. ఇందులో భాగంగా మదనపల్లె పట్టణం బసినికొండలో టిడిపి నాయకులతో కలిసి ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా,ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిల విజయం కోసం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ కొనిదెల మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏపీని సర్వనాశనం చేశారన్నారు.రాజధాని లేని రాష్ట్రంగా మార్చారన్నారు.వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు.ముఖ్యంగా యువత ఉపాధి అవకాశాలు లేక ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపిస్తామన్నారు.కూటమి అభ్యర్థుల విజయం కోసం ఎన్ఆర్ఐ టిడిపి తరపున అహర్నిశలు శ్రమిస్తున్నామని వెల్లడించారు.కావున మే 13 జరిగే ఎన్నికలలో కమలం గుర్తుపై ఓటు వేసి కిరణ్ కుమార్ రెడ్డిని,సైకిల్ గుర్తుపై ఓటు వేసి షాజహాన్ బాషాను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం లోకేష్ కొనిదెలను తెలుగు యువత,తెలుగు ప్రొఫెషనల్ వింగ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.నవీన్ పెరవలి,పఠాన్ ఖాదర్ ఖాన్,సుధాకర్ నిరంజన్ (నాని),రాజేష్ రాటకొండ,మహేష్ రాటకొండ,సాయి,గగన్,వర్షిత్,కార్తీక్ ఆకుల తదితరులు పాల్గొన్నారు.

## ఒక అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తాం...

మొదటిపేజీ తరువాయి



మీకు హక్కులు లేకుండా చేస్తున్నారు.. అలాంటి సైకోలకు మరోసారి అవకాశమిస్తే మీమీద మీకే హక్కులేకుండా చేస్తారని వ్యాఖ్యానించారు. ముస్లిం మైనారిటీల్లో కూడా మార్పు రావాలన్నారు. కేంద్రంలోనూ.. రాష్ట్రంలోనూ అధికారంలోకి వచ్చేది ఎన్డీయేనే. బీజేపీ ఎప్పుడూ భారతదేశంలోని ముస్లిలను వేరుచేయలేదన్నారు. సీఏఏ అమలు చేసింది పక్కదేశాల నుంచి భారతదేశంలోకి వలస వచ్చే ఆ దేశంలోని మైనారిటీలకు సంబంధించినదని వివరించారు. అపోహలకు అవకాశం ఇవ్వకుండా ఎన్డీయే కూటమికి మద్దతు తెలపాలని కోరారు. నియోజవర్గములో 236 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అందువల్ల ప్రజలు నిర్భయంతరంగా తమ ఓటును వినియోగించుకోవాలని ఆయన కోరారు. కలికిరి తగాహాలో పెద్దమద్యం మండలాన్ని ఎన్‌డీఏ అధికారం రాగానే అభివృద్ధిచెస్తాను అని, ఎన్‌డిఏ అభ్యర్థులు విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సినీ నటుడు సాయి కుమార్, మాట్లాడుతూ కనపడే మూడు సింహాలు, మోదీ, అమిషా, నడ్డా అయితే కనపడని నాల్గో సింహం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, అన్నారు.అనతరం బీజేపీ సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి, టీడీపీ రాష్ట్రప్రచార కార్యదర్శి పర్వీన్ తాజ్, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మల్లికార్జున నాయుడు వివిధ అంశాలపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బి.సి సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్,మాజీమండల అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, సిద్దవరం ప్రసాద్, బీజేపీ సీనియర్ నారా నాగేశ్వర్ బిజెపి అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ సర్పంచ్ నటరాజ నాయిక్ , టీడీపీ నాయకులు గంగాధర్, బుసిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి తుమ్మల మహేష్ ,మనోహార్ నాయక్, నారా శ్రీనివాసులు,మహేష్, బీజేపీ నాయకులు , ప్రభాకర్ రెడ్డి రామకృష్ణ నాగేశ్వర్ జనసేన నాయకులు అసర్ఫ్, నాగురు వల్లి టీడీపీ,బీజేపీ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టండి

### ఎన్డీఏ గెలుపుతోనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆది నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎస్ ఉప్పలపాడు గ్రామం నుంచి టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్డీఏ కూటమి నాయకులు భారీ రోడ్ షో మరియు బహిరంగ సభలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను అనేక విధాలుగా ఇబ్బంది పెట్టే వారికి అభివృద్ధి చేసే వారికి తేడా గమనించి ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి జమ్మలమడుగు ఎమ్మెల్యేగా తనను కడప ఎంపీగా భూపేష్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కేవలం తన చుట్టూ తిరిగే వారికే వైసీపీ తరపున ప్రచారాల్లో పెరిగే వారికే తప్ప సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయ కుండా తీవ్ర ఇబ్బందిలకు గురి చేశారన్నారు. కావున ఈ సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు వర్గాన్ని గత 3 సార్లు నేను ఎమ్మెల్యేగా గెలిచి అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని నేను చేసిన అభివృద్ధిని చూసి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లనుకోరారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎస్. ఉప్పలపాడు గ్రామ ప్రజలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.ఈ రోడ్ షో జమ్మలమడుగు నియోజక వర్గంలోని మోరగుడి, గూడెం చెరువు, ఒంటిమిద్దె పల్లె, అంబ, సున్నపురాళ్లపల్లె, సిరిగే పల్లె, పెద్దదండ్లూరు, గ్రామాల మీదుగా జరిగింది అలాగే సాయంత్రం రాజీవ్ నగర్ కాలనీ, కన్నెల్లూరు, దిగువపట్నం, బురుజు వీధి, పలగాడి మోటు, నాగుల కట్ట వీధి, టీసీ కాలనీ తదితర ప్రాంతాలలో రోడ్ షో కొనసాగుతుంది నియోజకవర్గంలోని కార్యకర్తలు ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ప్రతి ఒక్కరూ భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఈ రోడ్ షో కార్యక్రమంలో ఎన్డీఏ కూటమిన్ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని రోడ్డుషను విజయవంతం చేయడం జరిగింది

## రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ చేస్తా

### వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు నియోజక వర్గంలో నేను చేసిన అభివృద్ధి చూసి సీఎం జగనన్న నాకు 2వసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని జమ్మలమడుగు నియోజకవర్గ ప్రజలు నన్ను ఆదరించి రెండోసారిఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ చేసి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు మండలం అంజనాపురం, హనుమంతగిరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియచేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండవసారి జగనన్న అవకాశం కల్పించారని మీకు మరింత సేవ చేయడానికి ముందుకు వచ్చానని ప్రతి ఒక్కరు నాకు మరియు ఎంపీ అభ్యర్థి అయిన అవినాష్ రెడ్డి అన్నకు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఆదరించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశంపార్టీకి మద్దతుగా నందమూరి అభిమానుల ఆత్మీయ సమావేశం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ ఆవిర్భావం నుండి జెండా విడవకుండా పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నందమూరి అభిమానులు ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని, జయాపజయాలను లెక్కచేయకుండా తెలుగుదేశంపార్టీ వెన్నంటే వుండి నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డిని, కడప పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి కి మద్దతుగా సమావేశం ఏర్పాటుచేసి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించిన అనంతరం, సైకిల్ గుర్తు పై ప్రజలందరి చేత ఓట్లు వేసి, వేయించి గెలిపించి తీరుతామని కడప గడపలో తెలుగుదేశంపార్టీ జెండా ఎగురవేసి తీరుతామని పెద్దాయన నంద్యాల వరదరాజులరెడ్డి నాయకత్వంలో నడుస్తామని తెలియజేసిన ఈ కార్యక్రమంలో పట్టణ నందమూరి అభిమానసంఘాల నాయకులు యస్.యమ్.షరీఫ్, సిజె.వెంకటసుబ్బయ్య, రామసుబ్బారెడ్డి, కె.నరసింహారెడ్డి, కోనేటి ఓబులరెడ్డి, ఇవి. సుధాకరరెడ్డి, గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం



కలసపాడు మేజర్‌న్యూస్ :బి.కోడూరు మండలంలోని అంకన్న గొడుగునూరు గ్రామంలో వైసీపీ నాయకుడు కత్తెరపల్లి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భారీ రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సుధా, యువ నాయకుడు ఆదిత్య రెడ్డి హాజరయ్యారు. వారిని భారీ గజ మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. జగనన్న సీఎం అయ్యాక విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడన్నారు. ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. బద్వేల్ నియోజకవర్గం లో 1500 కోట్లతో ప్లైవుడ్ సెంచరీ కంపెనీని తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించమన్నారు. బి.కోడూరు మండల పరిధిలో ఉన్నటువంటి సగిలేరు గేట్ల మరమ్మత్తు పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందించే విధంగా కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, వైసిపి నాయకులు యోగానంద రెడ్డి,లక్ష్మీ నరసారెడ్డి, ఎంపీపీ,జడ్పిటిసి ఎంపిటీసీ, సర్పంచులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూమాఫియాను ఎదుర్కోవాలంటే కమలం గెలుపు కృషి చేయండి...!

## బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి




బద్వేలు మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా చెలరేగిపోతున్న భూమాఫియాకు అడ్డుకట్ట వేయాలంటే కమలం గెలుపు తప్పనిసరని కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన బొజ్జ రోషన్న గెలుపు కోసం అన్ని పార్టీలు ఐక్యంగా ముందుకు సాగాలని జిల్లా పార్టీ శశి భూషణ్ రెడ్డి అన్నారు.సోమవారం స్థానిక బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప జిల్లాలో ప్రధానంగా బద్వేలు పట్టణంలో కోట్లాది రూపాయల ప్రభుత్వ ప్రైవేటు భూములను అధికార వైయస్సార్సీపి నేతలు హస్తగతం చేసుకున్నారని సామాన్యుడికి మధ్యతరగతి ప్రజలకు సాంఘిక న్యాయం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.పొత్తులలో భాగంగా బద్వేలు అసెంబ్లీ సీటు బిజెపికి కేటాయించడం ఎంతైనా హర్షనియమని భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకత్వం ఉమ్మడి అభ్యర్థికి అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల క్యాడర్లో ఉత్సాహాన్ని నింపేందుకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ నేడు బద్వేలుకు రానున్నట్లు ఆయన తెలిపారు. పేదలకు పెత్తందారులకు జరిగే యుద్ధంగా రానున్న ఎన్నికలను జగన్మోహన్ రెడ్డి అభివర్ణిస్తున్నారని తాము కూడా ఈ అంశాన్ని ఏకీభవిస్తున్నామని ఎందుకంటే దేశంలోనే ధనవంతుడైన ముఖ్యమంత్రి నిరంకుశ పాలనలో పెత్తందారులను పాలెగాలను తలపిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు కేంద్ర రక్షణ శాఖామంత్రి రాజనాథ్ సింగ్ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి టిడిపి జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సర్వతోముఖ అభివృద్ధిని సాధించేందుకు ప్రజలంతా కమల వికాసానికి కృషి చేయాలని తెలిపారు. బిజెపి పార్లమెంట్ అధ్యక్షుడు బొమ్మన సుబ్బరాయుడు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో టిడిపి జనసేన మద్దతుతో కమలం గుర్తుపై బరిలో నిలచిన బొజ్జ రోశన్న గెలుపు కోసం బిజెపి కేంద్ర నాయకత్వంలో కీలకమైన రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు పరిసరర ప్రాంతాలలో ఏర్పాటు చేయనున్న సమావేశంలో పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈసభను విజయవంతం చేసి నియంతృత వైసిపి పాలన కు చరమగీతం పాడాలని "సబ్ కా సాత్ సబ్క వికాస్"అంటూ దేశ అభివృద్ధి కోసం పాటుపడుతున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బిజెపి పాలనను ప్రజలు స్వాగతించాలనిఆయన అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త రమేష్ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమాన్ని కోరుకున్న వ్యక్తి జగనన్న



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రజల సంక్షేమం వారి ఆయురారోగ్యాల కోసం ఆలోచన చేసిన వ్యక్తి ఈ రాష్ట్రంలో ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని వైఎస్ఆర్సిపి నాయకులు యువ రాజ్ రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు రవికుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని రాజీవ్ కాలనీ, టీచర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక నాయ కులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కాలనీ లోని ఇంటిం టికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి జగనన్న ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు నాయుడు ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు చేస్తున్నారని వాటిని నమ్మవద్దని అన్నారు. జగనన్న పాలనలో అందరి సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని పేర్కొన్నారు. జగన్ పాలనలో లక్షలాది మందికి ఇళ్లస్థలాలు, పట్టాలు అందిం చడమే కాక పరిపాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చి పేదవాడికి మంచి చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ప్రతి రంగంలోనూ తన ముద్ర కనపడేలా వ్యవసాయ, పారిశ్రామిక, వైద్య, పర్యా టక రంగాలలో అనేక మార్పులు తీసుకొచ్చి ప్రతి రంగం సర్వతో ముఖాభి వృద్ధి చెందాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు. ప్రజలకు మంచి చేసిన పార్టీకి ప్రజలలో ఆదరణ ఎప్పుడు ఉంటుందని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కడప పార్లమెంట్ అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డికి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీ గాయత్రి, సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు వైఎస్ఆర్సిపి నాయకులు తుషార్ నాగిరెడ్డి, షామీర్, మోహన్ పవార్, కటిక చంద్రశేఖర్, రవికుమార్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల కష్టాలను తీరుస్తాం

## ఉమ్మడి పార్టీల రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే చేనేత కార్మికుల కష్టాలను తీరుస్తా మని, చేనేత రంగాన్ని ఆదుకుంటామని ఉమ్మడి పార్టీల రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి, మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లి లోని ఆర్.ఆర్.కళ్యాణ మండపంనందు బిజెపి చేనేత విభాగం నాయకులు భువనేశ్వరి సత్య ఆధ్వ ర్యంలో చేనేతల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డితోపాటు బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, నల్లారి నిఖిలేష్ రెడ్డి, రాటకొండ బాబురెడ్డి, గంగారపు రాందాస్ చౌదరి, ఆకుల కృష్ణమూర్తి, దారం అనిత, జంగాల శివరాం రాయల్, మోడెం సిద్ధప్ప, రామిశెట్టి నీలకంఠ, రామిశెట్టి ఆంజనేయులు, ఉప్పు రామచంద్ర,మోడెం నాగరాజు, అడపా సురేంద్ర, శ్రీకాంత్, వెంకట్రమణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల వైకాపా పాలన లో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందన్నారు. అభివృద్ధి లో పూర్తిగా వెనుక పడిపోయిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి విధానాలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొ న్నారన్నారు. చేనేత రంగం కుదేలైం దన్నారు. ముడి సరుకు ధరలు పెరిగి, పట్టు చీరలకు డిమాండ్ లేక అటు యజమానులు, ఇటు కార్మికులు అప్పుల ఊబిలో కూరు పోయారన్నారు. చాలామంది చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కాగానే చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొస్తామని,నీరుగట్టువారి పల్లి పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లా డుతూ సరైన నాయకుడు ఉంటే ఆ ప్రాంతం అభి వృద్ధి చెందుతుందని, లేదంటే పూర్తిగా వెనుకబడి పోతుందన్నారు. ప్రజలు సరైన నాయకులను ఎన్నుకొని రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. చివరిగా భువనేశ్వరి సత్య మాట్లాడుతూ చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరించిన వైకాపాకు చేనేత కార్మికులు ఓటుతో గుణపాఠం చెప్పాలని, ఉమ్మడి పార్టీ అభ్యర్థులైన షాజహాన్ బాషా, నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డిలని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# సముచిత న్యాయం చంద్రబాబుతోనే సాధ్యం

## రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి

## మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి



రామపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెంది అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం జరగాలంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ రెడ్డి లు అన్నారు. మండలంలోని శుద్ద మల్ల పంచాయతీలోని దిగువహరిజనవాడ .ఓబుల్ రెడ్డి గారి పల్లి దేవళంపల్లి .భయ్యారెడ్డి గారి పల్లి. మంగళపల్లి .మంగళపల్లి హరి జనవాడ.తూపల్లి. దూదేకులపల్లి. గ్రామాల్లో సోమవారం సాయంత్రం టిడిపి కార్యకర్తలు నాయకులు ప్రజల మధ్య వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో వారికి ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. టిడిపి నాయకులు కార్యకర్తలు జన సందోహం మధ్య రామపురం మండలం శుద్ధ మల్ల గ్రామంలో నాయకులు కార్యకర్తలు అభిమానుల ఉత్సాహం తో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డిలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు కమలం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. సోమవారం ఉదయం రాచపల్లి. చిట్లూరు. గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకా నాద రెడ్డి ఇంటింటి ప్రచారం ప్రచారం నిర్వహించారు. రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాం ప్రసాద్ రెడ్డి సైకిల్ గుర్తుకు. రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

# వైసిపి ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల హామీలు విస్మరించారు : టిడిపి




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎన్ని కల హామీలను విస్మరించారని టిడిపి నాయకులు అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి శిబిరంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారాలకు నెల వైన ప్రొద్దుటూరును వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మార్చారని విమర్శించారు. 2019లో సీఎంగా జగన్ మోహన్ రెడ్డి గెలిచి, తాను ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అయితే చేనేతల కోసం టెక్స్‌టైల్ పార్క్ నిర్మి స్తానని చెప్పి, ప్రస్తుతం ఆ ప్రభుత్వ స్థలంలో స్థలాలు ప్రజలకు విక్రయిస్తున్నారని, టిడిపి హయాంలో అక్కడ నిర్మించిన టిడ్కో ఇళ్లను కూల్చి ప్రజాధనం దుర్వినియోగం చేశారని, మెడికల్ కాలేజీని ప్రొద్దుటూరుకు తెప్పిస్తామని చెప్పి పులివెందులకు తరలి పోతున్నా పట్టించుకోలేదని, చివరకు పోలీస్ స్టేషన్లను కూడా వారికే అనుకూలంగా మార్చుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే రాచమల్లు అభివృద్ధిని విస్మరించా రని, మార్కెట్‌ను గతంలో వరద రాజుల రెడ్డి తరలించి, అభివృద్ధి చేస్తామంటే వ్యతిరేకించిన ఆయన ప్రస్తుతం అనీబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌కు తరలిం చి, అక్కడ వ్యాపారస్తులకు అక్రమంగా పలువురికి విక్రయించారని వివరిం చారు.ప్రజలు గమనించి రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా చదిపి రాళ్ళ భూపేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, ముక్తియార్, మాజీ టిడిపి పట్టణాధ్యక్షులు ఇ. వి. సుధాకర్ రెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, నల్లబోతుల నాగరాజు,కౌన్సిలర్లు మహ్మద్ గౌస్, మురళీధర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ ఎంపిపి రాఘవరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కాకుమాని ఆనంద్, తలారి పుల్లయ్య, కామిశెట్టి బాబు పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రత పకడ్బందీగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

తలెత్తకుండా తిరిగి వాటిని జిల్లా కేంద్రం రాయచోటి నందలి పర్మనెంట్ స్ట్రాంగ్ రూమునకు తరలించేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉద్యాన కళాశాలలో జరుగుతున్న మాక్ పోల్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో రాజంపేట ఆర్డీవో మోహన్ రావు ,కోడూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి లీలారాణి, సంబంధిత తాసిల్దారులు, రెవిన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం

### వైసిపి నియోజకవర్గ యువనాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి



కలసపాడు మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయడమే మన ముఖ్య కర్తవమని వైఎస్ఆర్సిపి నియోజకవర్గ యువ నాయకుడు ఆదిత్యనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. బద్వేల్ నియోజకవర్గం లోని కలసపాడు మండలం తెల్లపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే జగనన్న సీఎం కావాలని రాష్ట్ర ప్రజలంతా కోరుకుంటున్నారని అందరూ కలిసి మెలిసి ఉండాలని కోరుకుంటూన్నామని, రాష్ట్రంలో మళ్లీ వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని జగనన్నను ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధా, పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెల్లపాడు ఎస్సీ కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గురువిరెడ్డి జెఎస్ఎస్ మండల కన్వీనర్ చిత్త రాజ శేఖర్ రెడ్డి రాజుపాలెం సర్పంచ్ సుదా రామకృష్ణారెడ్డి మండల అధ్యక్షుడు నిర్మల నారాయణ ఉపాధ్యక్షులు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి , సర్పంచులు ఎంపీటీసీలు మండల నాయకులు మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి, దళిత నాయకుడు తప్పట నాగయ్య నాయకులు తెల్లపాడు గ్రామపంచాయతీ వైసిపి నాయకులు కార్యకర్తలు బూతు కన్వీనర్లు యువకులు పాల్గొన్నారు.

# సైకిల్, కమలం, గుర్తులకు మన ఓటు



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని చిట్లురు పంచాయతీల ఏకిలపల్లి, పాలన్న గారి పల్లి, చిట్లూరు కస్పా .మాలపల్లి. హరిజనవాడ. రాఘవ రెడ్డి గారి పల్లి. నారాయణరెడ్డి గారి పల్లి గ్రామాల్లో సోమవారం ఈ వి ఎం నమూనా చూపుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డినీ. రాజంపేట బిజెపి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి. కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కసిరెడ్డి గారి పల్లి టిడిపి. బిజెపి. జనసేన. నాయకులు కార్యకర్తలు ఓటర్లను కోరారు.

# రాజనాథ్ సింగ్ సమావేశాన్ని విజయవంతం చేయండి...!

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పిలుపు



బద్వేలు మేజర్‌న్యూస్: కూటమిలో భాగంగా టిడిపి బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసం బిజెపి కేంద్ర నాయకత్వం తరఫున బహిరంగ సమావేశంలో పాల్గొనడానికి బద్వేల్‌కు విచ్చేస్తున్న కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ సభను విజయవంతం చేయాలని అన్ని పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకుడు రితేష్ రెడ్డి విజయమ్మ తెలిపారు. మంగళ వారం సాయంత్రం 4:30 నుండి 5:30 వరకు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిర్వహించనున్న బహిరంగ సమావేశానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆమె కోరారు.యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా కూటమి సత్తా ఢిల్లీ స్థాయిలో చాటెందకు ఇది సరైన అవకాశం అని ఆయన తెలిపారు బిజెపి కేంద్ర నాయకత్వ సహాయాన్ని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని కూటమి పార్టీలన్నీ సమన్వయంగా పనిచేసే కమల వికాసానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

# ఇరువురి మృతదేహాలకు అంత్యక్రియలు

### మేఐహెల్ప్‌యు ఫౌండేషన్



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు నాగులకట్ట విధిలో నివాసం ఉంటున్న వంకం వెంకట శివ అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాక పోవడంతో మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు, అదేవిధంగా స్థానిక జమ్మలమడుగు నగులకట్ట విధిలో గల మహిళకు సోమవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,అహమద్ హుస్సేన్ కృప అగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకట లక్షుమ్మ సుమన్ బాబు,పి.పవన్ సాయి, బి.రవి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే +91 82972 53484, +91 9182244150. ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు.


## Format C-1

(for candidate to publish in Newspapers TV)

**Declaration about criminal cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate **MULALA CHIDAMBAR REDDY** **son of **M. RAMAKRISHNA REDDY** Aged 60 years, resident of 5/2, R.K.R. Nagar, Guttapalli, Sambepalli (M), ANNAMAYYA DISTRICT, ANDHRA PRADESH.

Name of political party : **INDIAN PRAJA CONGRESS PARTY**

(Independent candidate should write "Independent" here)

Name of Election : A.P. LEGISLATIVE ASSEMBLY

*Name of Constituency: **128 – RAYACHOTY ASSEMBLY**

1. MULALA CHIDAMBAR REDDY (name of candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases:

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case(s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **Hon'ble Judicial First Class Magistrate Court.** | **C.C.No.37/2023** | **Under Trial** | **U/Sec.420, 506 r/w. 34 IPC Cheating case** |
| 2 | **City Civil Court, Hall NO.61, Bangalore** | **S.C.856/2018** | **Under Trial** | **U/Sec.448, 506B of IPC & 5,27 & 28 of Arms Act. House Trespass** |
| 3 | **Addl. Judicial First Class Magistrate Court, Rayachoty** | **C.C.No.654/2023** | **Under Trial** | **U/Sec.353, 384, 342, 506 r/w. 34 IPC Extraction** |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & Date(s) of Order(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- M. CHIDAMBAR REDDY**
**MLA CONTESTING CANDIDATE, 128- RAYACHOTY AC (AP)**

# అధికార పార్టీకి పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల ఝలక్...!

మొదటిపేజీ తరువాయి

నిర్వహణ తదితర అంశాలలోనే కాకుండా ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కూడా అధికార పార్టీ దెబ్బతీసిందని అంతర్ మదనంలో ఉన్న ఉద్యోగులు ముందస్తుగా జరిగిన పోస్టల్ బ్యాలెట్‌లో తమకు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకున్నారనేది బహిరంగ సత్యం ప్రధానంగా వివిధ ఉద్యోగ సంఘాల సముదాయమైన ఉపాధ్యాయులు ప్రభుత్వ విధానాలతో విసిగి గ్రాడ్యుయేట్ ఎన్నికలలో తమ సత్తా చూపించిన వైనం అందరికీ తెలిసిన అంశమే అదేకోవలో బద్వేలు నియోజకవర్గంలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులు గుర్తింపు పొందిన జర్నలిస్టులు ఎన్నికల రోజు పోలింగ్‌లో పాల్గొనలేరు కాబట్టి ప్రత్యేక అనుమతితో వారంతా తమ ఓటు హక్కును ఆదివారం సద్వినియోగం చేసుకున్నారు. సంక్షేమ పథకాల పైనే కోటి ఆశలు పెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన సమయంలో జలక్ ఇచ్చేందుకు కాచుకుని ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా బయటికి చెప్పక పోయినప్పటికీ అధికార మార్పును ఉద్యోగులు కోరుకుంటున్నారని తమ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసిన వైసీపీకి వ్యతిరేకంగా వ్యవహరించారనేది విశ్లేషకుల సమాచారం ఎందుకంటే చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు ప్రధానంగా టీచర్లు అధికార వైసిపి ఇచ్చే డబ్బును తిరిగి వెనకకు ఇచ్చేయడమే కాకుండా ఓటును అమ్ముకోము అంటూ వైయస్సార్సీపి లీడర్ల ముఖంపైనే చెప్పడం కొన్నిచోట్ల కనిపించింది సమకాలికంగా కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నకు సంబంధించిన నాయకులు ఓటును అభ్యర్థించగా తాము ఖచ్చితంగా అధికార పార్టీకి వ్యతిరేకంగానే ఓటు వేస్తామని పార్టీలు అభ్యర్థులు తమకు ముఖ్యం కాదని తమ ప్రయోజనాలను దెబ్బతీసిన అధికార పార్టీకి ఏటువంటి పరిస్థితుల్లోనూ ఓటు వేయమని బహిరంగంగా చెప్పడం గమనార్హం తప్పనిసరి పరిస్థితులలో రెవెన్యూ పోలీస్ యంత్రాంగం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన రాజకీయ చైతన్యం కలిగిన ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల అంతరాత్మ ప్రబోధాన్ని నియంత్రించలేకపోయారని చెప్పవచ్చు ఎక్కువ శాతం పోలింగ్ జరిగితే అది




అధికార పార్టీకి ఇబ్బంది అవుతుందని కొంతమేరకు ఎన్నికల ప్రక్రియను మందకోడిగా నిర్వహించాలని చూసిన ఉదయము నుండే తమ తమ ఓటు హక్కులను వినియోగించుకునేందుకు నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు ఉద్యోగులు పాత్రికేయులు తరలి రావడం చూస్తుంటే ఈ ఓట్లన్నీ అధిక శాతం కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన బొజ్జ రోశన్నకు అనుకూలంగానే పోలు అయ్యాయని స్థానికులు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు మొత్తం పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా ప్రతిపక్ష పార్టీ అభ్యర్థికి అనుకూలంగా పడ్డాయని ప్రభుత్వ నిరంకుశవైకిరే ఇందుకు కారణమని ఉద్యోగులు చర్చించుకోవడం అక్కడక్కడ కనిపించింది ఇంకా చెప్పాలంటే అన్నమయ్య జిల్లా రాజంపేటలో అధికార పార్టీ ఓటుకు రూ. 3వేలు ఇస్తామని ప్రలోభ పెట్టిన నాయకులు ఇచ్చిన డబ్బుకు మరో పదహారు రూపాయలు చేర్చి నేతలకి తిరిగి ఇవ్వడం గమనార్హం ఏది ఏమైనా ఉద్యోగుల స్ఫూర్తితో సంక్షేమ పథకాల ఆకర్షణకు చిక్కుకోకుండా ప్రజాస్వామ్య ప్రగతిశీల వాదులంతా అధికార మార్పు కోసం కృషి చేయాలంటూ అక్కడక్కడ ఉద్యోగులు చెప్పుకుంటూ ఉండడం కనిపించింది మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజాతీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాలి..

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వైయస్ షర్మిల రెడ్డిని గెలిపించాలి

### మాజీ ఎమ్మెల్యే కమలమ్మ



బద్వేలు, మేజర్‌న్యూస్: వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే కమలమ్మ అన్నారు. ఆయన తరహాలోనే కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిల రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆమె అన్నారు. రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న టువంటి పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంత కృషి చేశాడని ఆయన బిడ్డ షర్మిల కూడా అదే విధంగా పేదల కోసం కష్టపడి పనిచేసే తత్వం ఉందని ఆమె అన్నారు. రాజశేఖర్ రెడ్డి కడప ఎంపీగా గెలిచి పార్లమెంటులో నిలబడి రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాడన్నారు. ఆయన బిడ్డ షర్మిలమ్మ కూడా ఎంపీగా గెలిస్తే ఆయనలాగే పేదల అభివృద్ధి కోసం పాటుపడుతుందని ఆమె అన్నారు. కడప పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరూ ఆలోచించి షర్మిలమ్మకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## బలేమంచి చౌక బేరము ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్‌ఎన్నిక...!




బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎన్నికల విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులకు విలేఖర్లకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఎన్నికలకు ముందే తమ ఓటు హక్కును వినియోగించుకునే అంశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ క్రమంలో భాగంగా ఆదివారం స్థానిక జడ్పీ బాలుర హైస్కూల్లో పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉద్యోగులు విలేకరులు తమ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు కోసం మెరుపు ఏమిటంటే పోటాపోటీగా జరుగుతున్న ఈ ఎన్నికలలో పలు రాజకీయ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నేతలు పోలింగ్ కేంద్రం వద్ద కాపు కాచి ఉద్యోగులకు ఓటుకు రేటు నిర్ణయించి డబ్బు పచ్చినట్లుగా విశ్వసనియా సమాచారం మున్సిపల్ స్థాయి వైసిపి నేత మున్సిపల్ వైస్ చైర్మన్ స్థాయి మరో నేత దగ్గర ఉండి ఈ తతంగాన్ని అంతా నడిపించినట్టు తెలుస్తుంది కొద్దిమంది మినహాయించి తమకు లభించిన పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు ఆర్థిక ప్రయోజనాన్ని పొందినట్లు సమాచారం ఏది ఏమైనా వేలాది రూపాయల జీతాలు తీసుకునే ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఓటుకు రేటు కట్టి అమ్ముకోవడం విడ్డూరంగా ఉందని పలువురు చెప్పుకుంటున్నారు.

## అంజద్ భాష పై ప్రభువు ఆశీస్సులు మెండుగా ఉండాలి : పాస్టర్ పి.మహేష్



కడప సిటి మేజర్‌న్యూస్:నగరం పరిధిలోని 48 డివిజన్ రామరాజు పల్లి పరిధిలోని కృపా కాలనీ నందు సోమవారం పాస్టర్ పి.మహేష్ నివాసానికి డిప్యూటీ సీఎం అంజాద్ భాష, డివిజన్ ఇంచార్జ బంగారు నాగయ్య యాదవ్, మాసిమా బాబు ఎన్నికల పర్యటన సందర్భంగా రావడం జరిగింది, స్థానిక న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ సంఘ విశ్వాసులతో కలిసి తన నివాసంలో డిప్యూటీ సీఎం ను ఘనంగా శాలువాతో సత్కరించి బైబిల్ గ్రంధాన్ని బహుకరించి వారి విజయం కొరకు, వారి పార్టీ క్షేమాభివృద్ధి కొరకు ప్రజలకు మంచి పాలన అందించాలని ఏసుక్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసి దీవించారు. అనంతరం కృపా కాలని సమస్యలు ఏమైనా ఉంటే తమరి దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజల మధ్య పేదలకు మీరు చేస్తున్న సేవలు గొప్పవని దైవ సేవలో భాగంగా సమాజిక సేవలు చేస్తున్నారని పాస్టర్ పి.మహేష్ కుటుంబాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్,డివిజన్ ఇంచార్జ బంగారు నాగయ్య యాదవ్, టిటిడి బోర్డు మెంబర్ మాసిమా బాబు, స్థానిక నాయకులు కే.శ్రీనివాసులు రెడ్డి, రాజారెడ్డి, కే.క్రిష్ణ, సుబ్బయ్య, శివారెడ్డిలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జానకిరామ్



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : మండలంలోని నేకనాపురం గ్రామంలో శనివారం రాత్రి మద్దిలి రమణయ్య అకస్మాత్తుగా మృతి చెందారు స్థానిక నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు సుగవాసి జానకిరామ్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాలకు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ దశరథ రామానాయుడు, రాష్ట్ర బిసి నాయకులు, కాడే శ్రీనివాసులు నాయుడు, పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, స్థానికులు, వీరనాల రామచంద్ర, కాడే రెడ్డయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమం మేడిపండు చందమైంది

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సంక్షేమం మేడిపండు చందమైందని, ఇచ్చింది గోరంత అయితే ధరలు పెంచి ప్రజల నుంచి లాక్కున్నది కొండంత అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ, సాగునీటి రంగాలను జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సాగునీటి రంగం నిధులు లేక చతికిలపడిందన్నారు. పారిశ్రామిక వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పడకేసిందన్నారు. రహదారులు మృత్యు కుహరాలయ్యాయని తెలిపారు. ఈ ఐదేళ్ల జగన్ పాలనలో అప్పులు ఫుల్, అభివృద్ధి నిల్, సంక్షోభంలో సంక్షేమం అన్నట్లుగా సాగిందన్నారు. ఎనిమిదిన్నర లక్షల కోట్లు అదనపు అప్పు చేసి రాష్ట్రాన్ని రుణాంధ్ర ప్రదేశ్‌గా మార్చిందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ ఎన్ని కల్లో జగన్ పార్టీని ఓడించి, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

## బెంగళూరు మండలంలో టిడిపిలో భారీ చేరికలు



పెనగలూరు, మేజర్‌న్యూస్ : నలుపు రెడ్డి పల్లి గ్రామపంచాయతీ నందు కలిగిన పల్లె గ్రామాలు నుండి భారీ సంఖ్యలో శ్రేణులు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్య నిర్వహణ కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు, పంతం గాని నరసింహ ప్రసాద్ జనసేన పార్టీ నాగేంద్ర ఆధ్వర్యంలో భారీగా వైసిపి నాయకులు టిడిపిలోకి చేరికలు జరిగాయి. కావున కూటమి నాయకులను గ్రామస్తులు గజమాలతో ఆహ్వానిస్తూ మంగళ హారతులు పట్టడం జరిగినది. తదుపరి గ్రామంలోని ప్రతి ఇంటి గడప గడపకు తిరుగుతూ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు అభ్యసిస్తూ గాజు గ్లాస్ గుర్తుకు, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించమని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## అన్నివర్గాలకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ మేనిఫేస్టో

మొదటిపేజీ తరువాయి

సేవా కార్యక్ర మాలు, ఉచిత వైద్య శిబిరాలు, వివిధ రకాల టోర్నమెంట్లు, ఉచిత వివాహాలు తోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. ప్రజలు తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం వైకాపా పాలన పనితీరును ప్రజలు ప్రత్యక్షంగా చూసి విసిగిపోయారని, నోటుతో ఓట్లను కొనడానికి తెర తీశారన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి,నియోజకవర్గాన్ని కాపాడుకోవ డానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని, తాను ప్రజల కోసం తప్ప పదవుల కోసం రాజకీయాల్లోకి రాలేదని పవన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# కమలాపురంలో సైకిల్ జోరు

### వైసిపికి భారీ షాక్ - మూడు గ్రామాల నాయకులు, ప్రజలు టిడిపిలో చేరిక





కమలాపురం, మేజర్‌న్యూస్ : మండలంలోని జీవంపేట, పెద్దచెప్పల్లి, పందిళ్లపల్లె గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు సోమవారం పార్లమెంటు అభ్యర్తి భూపేష్ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్తి పుత్తాచైతన్య రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. జీవంపేటకు చెందిన పుత్తా దస్తగిరి రెడ్డి, వారి కుమారులు, ఎల్ఐసి సుబ్బారెడ్డి చేరికలతో కమలాపురం మండలంలో సైకిల్ జోరు కనిపిస్తుందని, వైసిపికి భారీ షాక్ తగిలిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అలాగే పెద్దచెప్పల్లి గ్రామానికి చెందిన సింగిల్‌విండో ఛైర్మన్ వెంకటసుబ్బారెడ్డి ఆయన వెంట సుమారు 50 కుటుంబాలు టిడిపిలో చేరడం జరిగింది. పందిళ్లపల్లె గ్రామానికి చెందిన ఇద్దరు మాజీ సర్పంచ్‌లు వారి వెంట అనేక కుటుంబాలు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడంతో కార్యకర్తలతో జోష్ నిండినది. మూడు గ్రామాల ప్రజలు, నాయకులు మహిళల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలిపారు. భూపేష్ రెడ్డి, చైతన్య రెడ్డిలు మాట్లాడుతూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా ఆదుకొనుటకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీని భారీ మెజారీటితో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు, నాయకులు పాల్గొనడం జరిగినది.

# రూపానంద రెడ్డి విస్తృత ప్రచారం



రైల్వేకోడూరు మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమికి జనాదరణ పెరుగుతున్నదని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ అన్నారు. సోమవారం రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారి పల్లె నందు జనసేన, బిజెపి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డివారిపల్లెలో ప్రజలు రూపానంద రెడ్డికి బ్రహ్మరథం పట్టారు ముఖ్యంగా ఎమ్మెల్యే స్వగ్రామంలో ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని మరువనని ఆయన అన్నారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు అభిమానాన్ని చూపిస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ కు రోజురోజుకు ప్రజా ప్రచారంలో ముందంజలో ఉన్నారని ఆయన అన్నారు. వీధుల్లో ప్రచార పర్వాన్ని నిర్వహిస్తున్న వారికి హారతులు పట్టడం జరిగింది. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఆరవ శ్రీధర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఐదు మండలాలలో ఉమ్మడి పార్టీకి ప్రజలు చక్కటి ఆదరణ చూపిస్తున్నారని అన్నారు ఎక్కడికి వెళ్లినా పూలమాలలతో డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగేంద్ర, అభ్యర్థి ఆరవ శ్రీధర్, సంయుక్త, అనిత దీప్తి , మెహతాజీ బేగం ,శివ, తదితరులు పాల్గొన్నారు.

# నిస్సార్ అహ్మద్, మిథున్ రెడ్డిలను గెలిపించండి

### ప్రజలకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి విజ్ఞప్తి



మదనపల్లె,మేజర్‌న్యూస్ : వైఎస్సార్సిపి మదనపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,ఎంపీ మిథున్ రెడ్డిల గెలుపు కోసం కురవంక పంచాయతీలో సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో సోమవారం వైసీపీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ ఎలాగైనా అధికారం చేపట్టాలని తపనతో బూటకపు హామీలతో ప్రజలను చంద్రబాబు నాయుడు మభ్యపెడుతున్నారన్నారు.2014లో 660 హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు.ప్రస్తుతం మళ్లీ అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.అంతేకాకుండా జగన్మోహన్ రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే సత్తా లేక జనసేన,బీజేపీతో జతకట్టారన్నారు.వీటిని ప్రజలంతా గమనించాలన్నారు. సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అదేవిధంగా నిస్సార్ అహ్మద్,మిథున్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పునీత్,బుల్లెట్ షఫీ,నవీన్,ఇమ్రాన్,కురువంక కుమార్, కైపు మోహన్ వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన మృకుండాశ్రమం ప్రజలు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్.06 ఒంటిమిట్ట మండల టిడిపి ఇన్‌చ్చార్జ్ సుగవాసి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం ఒంటిమిట్ట మండలం కొత్త మాదారం పంచాయతీ మృకుండా శ్రమానికి చెందిన కొన్ని కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌చ్చార్జ్ సుగవాసి. శ్రీనివాసులు ఆ కుటుంబాల ప్రజలకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రజలు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో తీవ్రమైన సమస్యలు ఎదుర్కొన్నామని వాటిని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ ఆశయాలు నచ్చి టిడిపిలో చేరడం జరిగిం దన్నారు. నిర్వహించబోయే శాసనసభ ఎన్నికలలో తమ ఓటు హక్కు ద్వారా రాజంపేట నియోజకవర్గ నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న సుగవాసి. బాలసుబ్రహ్మణ్యాన్ని గెలిపించుకొని పార్టీ జెండాను నింగికి ఎగురవేస్తామన్నారు. అనంతరం సుగువాసి. శ్రీని వాసులు మాట్లాడుతూ తన సోదరుడు బాలసుబ్రమణ్యం ప్రజల ఆశీర్వాదా లతో తప్ప కుండా విజయం సాధించి నియోజకవర్గ ప్రజలందరికీ చేరువులో ఉంటాడని ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తాడని నియోజక వర్గం సంక్షేమ పథకాలతో ముందంజలో ఉంటుందన్నారు.కార్యక్రమంలో కాంట్రా క్టర్ వెంకటరమణ, నామాల. వెంకటయ్య, రోశయ్య, ఆంజనేయ రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## 10,11 తేదీల్లో యువతకు సదస్సు

కడప రూరల్ మేజర్‌న్యూస్: జిల్లాలోని యువతీయువకులకు వివాహ తర్ఫీదు శిక్షణా తరగతులు ఈ నెల 10,11 తేదీల్లో నగర శివారు రామాంజనేయపురంలో ఉన్న పాస్టరల్ సెంటర్ నందు రెండు రోజుల పాటు ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ వర ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు వివాహాలు చేసుకున్న వారు, చేసుకో బోతున్న యువతీ యువకులు తప్పకుండా సదస్సు పాల్గొనాలని కోరారు ఈ వివాహ తర్ఫీదు శిక్షణా తరగతుల్లో డాక్టర్లు, న్యాయవాదులు, పోలీసులు, పాదర్లు, సిస్టర్లు ప్రసంగిస్తారని చెప్పారు దూరం నుంచి వచ్చే యువతకు రెండు రోజుల పాటు ఉచిత భోజనం,వసతి కల్పించబడు తుందని చెప్పారు ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫాదర్ వర ప్రసాద్ తెలిపారు.

# గాలి వాన బీభత్సం

### కూలిన రేషన్ షెడ్లు, విద్యుత్ స్తంభాలు- లక్షల్లో ఆస్తి నష్టం




ములకలచెరువు,మేజర్ న్యూస్, ఏప్రిల్ 6: తంబళ్లపల్లె మండలంలో సోమవారం సాయంత్రం ఉరుములు మెరుపులు తో గాలివాన బీభత్సం సృష్టించింది. బలంగా వీచిన ఈదురుగాలులకు రేషన్ షెడ్లు, నివాస గృహాల రేకులు, విద్యుత్ స్తంభాలు, వృక్షాలు నేలకొరిగాయి. భారీ వర్షానికి తోడు ఈదురు గాలులు జతకట్టడంతో నివాస గృహాల ముందు ఉన్న చిన్నపాటి రేకుల పై కప్పులు, వసారాలు గాలికి ఎగిరి ఎటో వెళ్లిపోయాయి. పరస్తోపు పంచాయతీ బోడి కింద పల్లెకు చెందిన దామోదర్ రెడ్డి రేషన్ షెడ్డు రేకులు గాలికి ఎగిరిపోవడంతో అందులోని సుమారు 100 బస్తాల వేరుశనగ కాయలు, 50 బస్తాల వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయి పనికి రాకుండా పోయాయి. దీంతోపాటు వస్తు సామాగ్రి, ఇంట్లోని చిరుధాన్యాలు వర్షం పాలయ్యాయి. దీంతో సుమారు 20 లక్షల దాకా ఆస్తి నష్టం జరిగిందని దామోదర్ రెడ్డి లబోదిబోమన్నారు. దీంతోపాటు తంబళ్లపల్లి మండల కేంద్రంలో పలు రేకుల షెడ్లు గాలికి నేలమట్టమయ్యాయి. తాసిల్దార్ కార్యాలయంలోని నీలగిరి వృక్షం విరిగి విద్యుత్ తీగలపై పడడంతో పెను ప్రమాదం తప్పింది. అదేవిధంగా క్రాస్ రోడ్ లోని రాగిమాను తోబాటు మండల వ్యాప్తంగా పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగి విద్యుత్ అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు స్పందించి విద్యుత్ వైర్లు తొలగింపు కార్యక్రమం చేపడుతున్నారు. మండలంలో పలుచోట్ల వర్షం ఈదురుగాలులకు పలు నివాస గృహాలు నేలకొర గడంతోపాటు పలు రకాల పంటలు వర్ష బీభత్సానికి దెబ్బతిన్నట్లు రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వర్ష బీభత్సానికి నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరి హారం చెల్లించాలని నేలకొరిగిన గృహాల బాధితులకు పునరావాసం కల్పించి ఆదుకోవాలని యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా లో అంతరాయం కలవకుండా చర్యలు చేపట్టాలని స్థానిక బాధితులు కోరుతున్నారు.

## అట్లూరులో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం లో సోమవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది బలమైన గాలులు వీయడంతో పలు గ్రామాల్లో చెట్లు నేలకోరిగాయి, అట్లూరు పోలీస్ స్టేషన్ ఎదుట గాలివానకు ప్రధాన రహదారిపై చెట్టుకొమ్మలు విరిగిపడటంతో కొద్దిసేపు వాహనాలకు రాకపోకలు అంతరాయం కలిగింది కొండూరు ఎస్సీ కాలనీలో మోటార్ ట్రాన్స్ఫార్మర్లతో పాటు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి, దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది నెల రోజులుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న ప్రజలకు కొంత మేరకు ఉపశమనం లభించిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# నయవంచన పుస్తక ఆవిష్కరణ

## సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని



బద్వేలు మేజర్‌న్యూస్: కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ ఈ 10 సంవత్సరాలలో ప్రజలను ఏ విధంగ నయవంచనకు గురి చేశాడో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యారని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు బద్వేలు పట్టణ నాయకుడు ముడియం చిన్ని తెలిపారు. సోమవారం ఉదయం బద్వేలు పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనం నందు సిపిఎం కార్యకర్తలతో కలిసి నయవంచన అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పట్టణ నాయకుడు ముడియం చిన్ని మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చినటువంటి వాగ్దానాలను మర్చిపోయారన్నారు మరలా ప్రజలను మోసం చేస్తూ మరల మోసం చేయడానికి ఎలక్షన్లలో అనేక దొంగ హామీలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటికే మోడీ ప్రధానమంత్రి కాకన్నా ముందు నేను అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువత యువకులకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు నేను అధికారంలోకి వస్తే నల్ల డబ్బు వెలికి తీసి ప్రతి అకౌంట్లో జమ చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి బ్యాంక్ అకౌంట్‌లో చేయించుకోవాలని ఆయన పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందరూ బ్యాంకులలో కెవ్వ కట్టి అకౌంట్లు చేయించుకోవడం జరిగిందన్నారు. చేయించుకున్న తర్వాత ఇప్పటివరకు ఒక రూపాయి అయినా వేసిన పాపాన పోలేదన్నారు. అలాగే ఖాళీగా ఉన్నటువంటి అన్ని శాఖలలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి ఆ ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగాలు ఇచ్చిన మాట పక్కన పెడితే ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలు అయినటువంటి కృష్ణ పట్నం ఓడరేవు, రైల్వే బిఎస్ఎన్ఎల్, విమానాశ్రయాలు లాంటివి ఆదాని అంబానికి కట్టబెట్టడం జరిగిందన్నారు అలాగే ఈ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విశాఖ రైల్వే జోన్ కడప ఉక్కు పరిశ్రమ రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానని ఇచ్చినటువంటి మాటకు కట్టుబడలేదన్నారు. అలాగే రైతులకు సంబంధించి నల్ల చట్టాలు నల్ల జీవోలు తీసుకొచ్చి రైతులను నట్టేట ముంచడం జరిగింది అన్నారు కాబట్టి రోజు రోజుకు ఉన్నటువంటి సంస్థలన్నీ ప్రైవేటుపరం చేసి ఆదాని అంబానీ లాంటి వ్యక్తులకు కట్టబెట్టి కోట్లాది రూపాయలు దోచుకున్న దానికి అవకాశం ఇచ్చారన్నారు ఈరోజు విజయ మాల్యా లాంటివాడు బ్యాంకులను కొల్లగొట్టి ఇతర దేశాలకు వెళ్ళిపోతున్న అలాంటి వారి పైన ఇటువంటి కేసులు పెట్టకపోవడం దుర్మార్గమన్నారు అలాంటి దుర్మార్గులు విదేశాల్లో దర్జాగా తిరుగుతున్నారన్నారు. ఈ హామీలను అమలు చేయలేని ప్రభుత్వానికి ఓటు అడిగే హక్కులేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగనపల్లి నాగార్జున, ఉప్పలూరు ఆంజనేయులు, కోటపాటి రామకృష్ణ, ఇమ్మానియలు, సురేంద్ర, నాగేంద్ర, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాల్లో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ జయకేతనం



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఐసీఎస్‌సీ పదవ తరగతి పరీక్షా ఫలితాలతో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణతతో విజయ దుందుభి మ్రోగించారు. ఉత్తమ యాజమా న్యం, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయ బృందం ,విద్యార్థుల కృషి తల్లితండ్రుల ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధ్యమైందని ప్రిన్సిపాల్ గా.శేఖర్ తెలిపారు 64 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా అందులో 57 విద్యార్థులు డిస్టింక్షన్ తో ఉత్తీర్ణులయ్యారన్నారు. వారిలోబేబీ సుధీష్ణ 95.8శాతం మార్కులతో ప్రథమ స్థానం, ప్రణతి 94.6 మార్కులతో ద్వితీయ స్థానంవెంకటరాజు 93.4% మూడవ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస మూర్తి, హెడ్మాస్టర్ రహంతుల్లా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ కుమార్‌కు వైవియూ డాక్టరేట్



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వ విద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డిపార్ట్మెంట్ పరిశోధక విద్యార్థి పసుపుల ప్రవీణ్ కుమార్‌కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్డీ) డిగ్రీ అవార్డు వైవీయూ ప్రదానం చేసింది. ఆ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో "ఎలైట్ అథ్లెట్లలో కుడి, ఎడమ జఠరికల నిర్మాణ, క్రియాత్మక వైవిధ్యాలపై శాస్త్రీయ పరిశోధన (ఏ సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ ఆన్ స్ట్రక్చరల్ అండ్ ఫంక్షనల్ వేరియేషన్స్ ఆఫ్ రైట్ అండ్ లెఫ్ట్ వెంట్రికల్స్ అమాంతం ఎలైట్ అథ్లెటిక్స్) పై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవిద్యాల యానికి సమర్పించారు. వైవీయూ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్ మార్గదర్శకం మేరకూ నియమితులైన పరిశోధకుల బృందం పి.ప్రవీణ్ కుమార్ సమర్పించిన థీసిస్‌ను అధ్యయనం చేసి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ నిర్ణయించారు. ఆ మేరకు వైవియు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎన్ ఈశ్వర రెడ్డి పరిశోధకుడు ప్రవీణ్ కుమార్‌కు డాక్టరేట్ నోటిఫికేషన్ ప్రకటించారు. పరిశోధకుడు రాసిన పరిశోధన పత్రాలు పలు జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ గ్రహీతను వై వి యు వి సి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య షావల్లీ ఖాన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

# ఇండియా కూటమితోనే అభివృద్ధి సాధ్యం

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ ఏపీ విభజన తరువాత కనీవినీ ఎరుగని రీతిలో ఆంధ్రప్రదేశ్ జగన్ సర్వనాశనం చేసి అప్పుల ఊబిలో కూరుకుపోయే విధంగా తయారు చేశాడని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఘాటుగా విమర్శించారు. ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ను 6వేలు ధర నిర్ణయించి ఇసుక, మద్యం, మైనింగ్ డబ్బులతో కొనుగోలు చేస్తున్న నీచ సంస్కృతిని రాష్ట్రంలో పెట్టారని ఆయన విమర్శించారు. సోమవారం ఇండియా కూటమిలో భాగంగా జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం సీపీఐ అభ్యర్థి గాలి చంద్ర కంకికొడవళి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా మండలం పరిధిలోని అంగడివీధి, ప్రొఫెసర్స్ కాలనీ, చిన్నముసలితిరెడ్డిపల్లె, బాబానగర్, తెలుగుగంగ కాలనీ, మామిళ్లపల్లెల్లో ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డికి, సీపీఐ అభ్యర్థి గాలి చంద్ర కు ఓటు వేసి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ల కోసం వైసీపీకి ఏమాత్రం తగ్గకుండా టీడీపీ కూడా డబ్బులు పంపిణీ చేస్తుందని ఇలాంటి సంస్కృతిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు, పేదలకు, నిరుద్యోగులకు, కార్మికులకు ఏమాత్రం పదేళ్ల కాలంలో న్యాయం చేసింది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మత ప్రాతిపదికన దేశాన్ని విభజించి దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి అధికార దాహం తీర్చుకోవాలని చూస్తుందని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. ఓబులేదు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందని స్వాతంత్ర్య పోరాటంలో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి దేశ అభివృద్ధికి పాటుపడిన కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలను గెలిపించే బాధ్యత ప్రస్తుతం ప్రజలపై ఉందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గం కూటమి అభ్యర్థి గాలి చంద్ర మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గం గత పదేళ్లలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోక తీవ్ర కరువు కాటకాలకు లోనైందని వచ్చే ఎన్నికల్లో నిస్వార్ధంగా ప్రజల కోసం పనిచేసే తమ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. 13వ తేదీ జరిగే పోలింగ్ రోజున ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎల్. నాగసుబ్బారెడ్డి, ఎన్. వెంకటశివ, గుంటి వేణుగోపాల్, కమలాపురంఏరియా కార్యదర్శి చంద్రశేఖర్రావు, కేసీ బాదుల్లా, బషీరున్నిసా, పెద్దఎత్తున సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల్లో మంచి నీళ్ళ సౌకర్యం కల్పించాలి : సిఐటియు



కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జనరల్ ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాల్లో,,ఓటు వేసే ఉద్యోగులకు మంచి నీళ్ళ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు, మనోహర్, శ్రీనివాసులరెడ్డి, ఒక సంయుక్త ప్రకటనలోఎన్నికల అధికారులను కోరారు. విపరీతమైనటువంటి వేసవికాలం ఉన్నందున తక్షణమే మంచి నీళ్ళ సౌకర్యం కల్పించాలని కోరారు. పోలింగ్ అధికారులకు ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది ,సమస్యలు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

# గొడ్డలి అవినాష్ రెడ్డి కావాలా ? వైఎస్ఆర్ బిడ్డ కావాలా ?

## ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ చీఫ్, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి ఎన్నికల పట్టణం లో రోడ్డు షో, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొడ్డలి పోటు అవినాష్ రెడ్డి కావాలా, వైయస్సార్ బిడ్డ కావాలా కొంగు చాపి న్యాయం అడుగుతున్న కడప ప్రజలు న్యాయం వైపు నిలబడాలని కోరారు. వైఎస్ఆర్ తమ్ముడు వివేకా ను చంపిన నిందితులకే శిక్ష పడలేదు అంటే ఇక రాష్ట్ర ప్రజల పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఆనాడే నేను వివేకా మాట విని ఉంటే ఈ ఘోరం జరిగి ఉండేది కాదన్నారు. ప్రజా కోర్టులో న్యాయం జరుగుతున్న పోరాటమే కడప ఎన్నికలు అని పేర్కొన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే బాగా సంపాదించాడట యధేచ్చగా బెట్టింగ్ లు గుట్కా, మట్కా వ్యాపారం దొంగనోట్ల బిజినెస్ మూడు పువ్వులు ఆరు కాయలు గా దోపిడీలు దోచుకున్న డబ్బు మొత్తం మీదే ఎంత ఇచ్చినా తీసుకోండి ఆలోచన చేసి ఈ సారి ఓటు వేయండి అని వివరించారు. దోచుకునే వారు ఎవరు ? పని చేసే వాళ్ళు ఎవరు? ఆలోచన చేసి ఓటు వేయాలని కోరారు. ఈ రాష్ట్రంలో ఒక ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుస్తుందని బాబు కి, జగన్ కి ఇద్దరికీ మోడీ కావాలి ఇద్దరు మోడీని పట్టుకొని వేలాడుతున్నారు

**ఒకరు పొత్తు ఒకరు తోత్తు**

ఇద్దరు రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారు హెూదా ను తాకట్టు పెట్టారు కడప స్టీల్ ప్లాంట్ ను తాకట్టు పెట్టారు గొడ్డలి అవినాష్ రెడ్డి ఏనాడైనా ప్రజల కోసం కొట్లాడాడా? ఎంపీగా గొడ్డలి అవినాష్ రెడ్డి కడప స్టీల్ కోసం పోరాటం చేశాడా ఆయన కోసం తప్పా డిల్లీకి ప్రజల కోసం పోలేదు రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరుస్తారు అని జగన్ కి ఓటు వేస్తే నెత్తిన కుచ్చు టోపీ పెట్టారు

**చేతిలో చిప్ప పెట్టారు**

కడప రాజకీయాలు దేశం అంతా చూస్తుంది సొంత చిన్నాన్న వివేకా హత్య నిందితుడికి మళ్ళీ పట్టం కట్టారు. వైఎస్ఆర్, వివేకా ఈ జిల్లాలో ప్రజా నాయకులు ఇలాంటి నాయకులు మళ్ళీ బూతద్దం పెట్టీ చూసినా దొరకరు ప్రజల కోసం నెలల్లో 20 రోజులు వివేకా రైలు ప్రయాణం చేసే వారని తెలిపారు. అలాంటి మంచి నాయకుడిని గొడ్డలి తో హత్య చేశారు వివేకా బిడ్డ ఈనాటికీ న్యాయం కోసం పోరాటం చేస్తుంది సునీత న్యాయం కోసం తొక్కని గడప లేదు స్వయానా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిందితుడ్ని కాపాడుతున్నారు అని ఆరోపించారు. సీఎం హెూదాలో ఉన్నా వ్యక్తి హంతకుడిని కాపాడుతుంటే ఇక ప్రజల పరిస్థితి ఏంటి? వైఎస్ఆర్ తమ్ముడిని చంపిన వారికి శిక్ష పడలేదు అంటే ఇక రాష్ట్ర ప్రజల పరిస్థితి ఏంటి? యాథా రాజ తథా లీడర్ సీఎం అలా ఉంటే నియోజక వర్గాల్లో ఎమ్మెల్యేలు సైతం గొడ్డళ్లు పట్టుకొని తిరుగుతున్నారని తెలిపారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అడ్డొస్తే ఎవరినైనా గొడ్డలి తో నరుకు తాడట మళ్ళీ మళ్ళీ ఇలాంటి నేరస్థులను చట్ట సభల్లో పంపుదామ? అవినాష్ రెడ్డి నేరస్థుడు సిబిఐ దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి వైఎస్ఆర్ బిడ్డ ఇవ్వాళ నిలబడింది వివేకా ఆఖరి కోరిక నెరవేర్చాలని వివేకా హత్య నిందితులకు జగన్ మళ్ళీ సీట్ ఇచ్చాడు అని.నేను ఆరోజే వివేకా మాట విని ఉంటే బాగుండేది. ఈ ఘోరం జరిగి ఉండేది కాదు న్యాయం కోసం ప్రజా కోర్టులో తేల్చుకోవాలని పోటీ చేస్తున్న కడప ప్రజలు న్యాయం వైపు నిలబడాలని కోరారు.